మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com





# సన్నరకం ధాన్యానికి ₹500 బోనస్

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మద్దతు ధర తోపాటు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు.

దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.

*– సూర్యాపేట ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి)*



SUMMER HOLIDAYS

# నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

## జూన్ 12న పునఃప్రారంభం

2

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవిసెలవులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈనెల 24 నుంచి అమలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 12న పునఃప్రారంభించాలని స్పష్టం చేసింది. విద్యా సంవత్సర కేలండర్ ప్రకారం ఈ సెలవులను ప్రకటించింది. విద్యా సంవత్సరం చివరి రోజులోగా అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు భద్రతా చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది.

*– నల్గొండ –ఏప్రిల్ 23( మనం న్యూస్)*



# బియ్యం డెలివరీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ భాస్కరరావు

రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి ఎఫ్ సి ఐ అఫీషియల్స్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 23 (మనం న్యూస్) : ఈ సమావేశంలో.. రైస్ మిల్లులలో సిఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో చిన్న చిన్న కారణాల వల్ల బియ్యం రిజెక్షన్ అవుతున్నాయని, దీనివలన మిల్లర్లు చాలా నష్టపోతున్నారని, బియ్యం పెట్టడానికి కూడా ముందుకు రావడం లేదనే దాని పై

- మిగతా 2లో..

# విద్యార్థులకు చేయూత అభినందనీయం

## అడిషనల్ ఎస్పీ రమేష్

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఈ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్న భీద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ అన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ గ్రాంట్ సహకారంతో నల్గొండ, ఖమ్మం జిల్లాలోని అయా క్లబ్ ల సహకారంతో 250 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు.

2

# విద్యార్థులకు చేయూత అభినందనీయం

నల్లగొండ -ఏప్రిల్ 23( మనం న్యూస్) : ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించే సేవలు ఉచిత ఆరోగ్య శిబిరాలు, వికలాంగులకు అందించే ట్రైసైకిల్స్, ముఖ్యంగా గత 4సంవత్సారాలనుంచి ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖానల్లో రోగుల సంబంధీకులు అందించే అల్పాహారం గొప్ప దాతృత్వం అని కొనియాడారు.సమాజంలో ఏక్కడ ఏ అవసరం ఉన్నా సరే తమ వంతు బాధ్యతగా సేవలు అందించడం ద్వారా ప్రజలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమం జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ వారి అధ్యక్షతన నిర్వహించి మాట్లాడుతూ ఈ సంవత్సరం మన జిల్లా అన్ని కార్యక్రమాల్లో ముందు ఉన్నదని ముఖ్యంగా యువతకు విద్యార్థులకు యువ వికాసం ద్వారా 1,50,000 విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరుగిందన్నారు. హంగర్ రిలీఫ్ ద్వారా లక్షలాది మందికి అకలి తీర్చే అవకాశం కలిగిందని అలాగే ఇంటర్నెషనల్ వారి లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసి తమ వంతు సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీ.ప్రసాద్ గవర్నర్ (ఈ ),తీగల మోహన్ రావు మల్టీ పుల్ జి ఎస్ టీ కోఆర్డినేటర్ ,గోలి అమరేందర్ రెడ్డి పీఎంసీసీ,కోడె సతీష్ కుమార్ ఎఫ్ వి డి జి (ఈ ), గుడి పూరి వెంకటేశ్వర రావు ఎస్ వి డి జి (ఈ ),చిలుకూరి రామకృష్ణ డీసీస్ .గట్టు పల్లి అశోక్ రెడ్డి డీసీటీ, రీజియన్ చైర్మన్లు మిర్యాలయాదగిరి,అలుగు బెల్లి పాపి రెడ్డి, జోన్ చైర్మన్లు యల్.వి.కుమార్,కక్కిరేని శ్రీనివాస్,చెరుపల్లి కృష్ణయ్య ఇతర జిల్లా నాయకులు జిల్లా లోని అయా క్లబ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ గుర్తింపునకు ముందస్తు పరీక్షలు అవసరం

**వంశపారం పర్యంగా పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు**

**జీవనశైలి, పర్యావరణ, జన్యు ఉత్పరివర్తనలు దీనికి ప్రధాన కారణాలు**

**యశోద హాస్పిటల్ వైద్యులు డా. హరీష్**




నల్గొండ – ఏప్రిల్ 23( మనం న్యూస్) : క్యాన్సర్ వ్యాధికి ముందస్తుగా పరీక్షలతో నిర్ధారణ చేసుకొని నివారించుకోవచ్చని సోమాజిగూడ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్.కాంచర్ల హరీష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధూమపానం చేయని వారిలో, యువతలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, వంశపారంపర్య క్యాన్సర్లు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.జీవనశైలి మార్పులు,పర్యావరణ కారకాలు,జన్యు ఉత్పరివర్తనలు దీనికి ప్రధాన కారణాలు అని పేర్కొన్నారు.ఎన్ జి ఎస్, పీసీ ఆర్ వంటి అధునాతన పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు అని తెలిపారు.లిక్విడ్ బయాప్సీ అనే సాధారణ రక్త పరీక్షతో ప్రమాదం ఉన్న కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు స్క్రీనింగ్ సాధ్యమవుతుందన్నారు.టార్గెటెడ్ థెరపీ,ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు మనుగడ రేటును, జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. లక్షణాలు రాకముందే స్క్రీనింగ్ చేయడం వల్ల ఫలితాలు మెరుగవుతాయి అని అన్నారు.క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్నవారు జన్యు సలహా,సకాల స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు. సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఆసుపత్రులు,అత్యాధునిక సాంకేతికత, నిపుణులతో సరసమైన ఖర్చుల్లో ప్రపంచ స్థాయి వైద్యం అందించ డం జరుగుతుం దన్నారు. సమాచారం కోసం వినోద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ 90638 15098 తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం



చౌటుప్పల్, ఏప్రిల్ 23(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా అండర్ పాస్ నిర్మాణా నికి అనుమతులు ఇచ్చిన రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, ఈ అండర్ పాస్ నిర్మాణ మంజూరుకు సహకరించిన డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డిల ఫ్లెక్సీలకు గురువారం బీజేపీ ఆధ్వర్యంలో పాలాభి షేకం చేశారు. అధికారులు శివశంకర్, సీఎస్.రావులకు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా బస్ స్టేషన్ వద్ద అండర్ పాస్ నిర్మాణం కోసం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జాతీయ రహదారి అధికారులు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు నేడు తమ వల్లనే అండర్ పాస్ మంజూరైందని చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు కడారి కల్పనఅయిలయ్య యాదవ్, కైరంకొండ అశోక్, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేశ్, నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రెడ్డిబావి గ్రామ సర్పంచ్ నందగిరి వెంకటేశ్‌గౌడ్, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, కంది లక్ష్మారెడ్డి, కడారి అయిలయ్య, ఉబ్బు బిక్షపతి, గోశిక నీరజ పాల్గొన్నారు.

# బియ్యం డెలివరీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం రిజెక్షన్ కావడానికి గల కారణాలు ఎఫ్ సి ఐ అధికారులతో చర్చించడం జరిగిందని, రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపగా, ఎఫ్‌సిఐ వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ, ఎఫ్ సి ఐ అధికారులు మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

నల్గొండ -ఏప్రిల్ 23( మనం న్యూస్) : మధ్యాహ్నం 12 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించాలని తెలిపింది. పాఠశాల నోటీసు బోర్డులపై భద్రతా నియమాలను ప్రదర్శించాలని, తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆదేశించింది.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సర్పంచ్ కైరంకొండ స్వప్నఅశోక్**

చౌటుప్పల్, ఏప్రిల్ 23(మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్నఅశోక్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ మండలపరిధిలోని కొయ్యలగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బడిబాటలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయని తెలిపారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య, ఏఏపీసీ చైర్మన్ చెన్న మాధవి, ఉపాధ్యాయులు పి.సుజాత, కె.నాగేశ్, రజిని, వనిత, కల్యాణి, మాధవి, సైదులు, కైలాసం, రాఘవేంద్ర పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్**

చౌటుప్పల్, ఏప్రిల్ 23(మనం న్యూస్) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూరెళ్ల శ్రీనివాస్ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత విద్యల్లో మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందోత్సాహాలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశర్.మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమచారి, బండి అనిల్‌కుమార్‌రెడ్డి, విజయలక్ష్మీ, రమేశ్‌రెడ్డి, దేవేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# భువనగిరిలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (మనం న్యూస్): తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రవర్తన, హాజరు, ప్రతిభ వంటి అంశాలపై తల్లిదండ్రులతో సమగ్రంగా చర్చించగలమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భువనగిరి లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను అదనపు కలెక్టర్ సందర్శించారు. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశా లు నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రవర్తన, హాజరు, ప్రతిభ వంటి అంశాలపై తల్లిదండ్రులతో మాట్లాడుకోవచ్చు అని అన్నారు. విద్యార్థి బలాలు, బలహీనతలను గుర్తించి, వాటిని మెరుగుపరచేందుకు తగిన సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాసంపై ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. పిల్లల అభ్యాసంలో ఉన్న సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించవచ్చున్నారు. ఉపాధ్యాయులు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలను వినడం ద్వారా విద్యార్థి వ్యక్తిగత పరిస్థితులను అర్థం చేసుకుని, బోధన విధానాల్లో అవసరమైన మార్పులు చేయగలరు. ఈ పరస్పర సంబంధం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, చదువుపై ఆసక్తిని పెరుగుతుందన్నారు.ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించడంతో పాటు విద్యార్థులకు ప్రగతి నివేదన పత్రాలను అందజేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

నాగారం,ఏప్రిల్ 23 శ్రీ,మనం న్యూస్ : నాగారం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ వేణుమాధవ రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.త్వరలో నిర్మించబోయే పోలీస్ స్టేషన్ కార్యాలయము గురించి సీఐ నాగేశ్వరరావు, ఎస్సై చిరంజీవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ గతంలో నవంబర్ 2020 సంవత్సరంలో సాదా బైనమాకు నాగారం మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 3680 దరఖాస్తులను వెంటనే ఆర్డీవో లాగిన్ కు ఫార్వర్డ్ చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2016లో విడుదల చేసిన 76 జీవో ప్రకారం సాదా బైనామా అంటే స్టాంప్ పేపర్ మీద కాకుండా తెల్ల కాగితం మీద చేసుకున్న భూమి కొనుగోలు అమ్మకాల ఒప్పందం అని అన్నారు. దీనికి అర్హత 02-06-2014 సంవత్సరంలోపు దరఖాస్తు చేసుకున్న సాదా బైనమాలకు మాత్రమే ఈ జీవో వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయ భూమి గరిష్టంగా ఐదు ఎకరాల లోపు మాత్రమే క్రమబద్ధీకరణ చేయబడుతుందని అసైన్డ్ భూములు,బోధన్ భూములకు భూధాన్ భూములకు వర్తించదని అన్నారు. ఆర్డీవో లేదా తాసిల్దార్ స్థాయిలో విచారణ జరిపి స్వాధీనంలో ఉంటేనే పట్టా మంజూరు చేయబడుతుందని అన్నారు. జీవో 76 గడువు 2016 లోనే ముగిసిందని ప్రస్తుతం కొత్త సాదా బైనమా దరఖాస్తులు తీసుకోవడం లేదని తెలిపారు కానీ అప్పట్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ధరణి పోర్టల్ ద్వారా పరిష్కరిస్తున్నట్లు అని తెలిపారు.అనంతరం నాగారం బంగ్లా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ వర్ష ప్రభావం సూచన మేరకు రైతులు ధన్యువరాసుల పైన పట్టాలను కప్పి పెట్టుకోవాలని అన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

సూర్యాపేట ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి )అర్హులైనజర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు




చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు.ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.

## సాదా బైనామ దరఖాస్తులను పరిష్కరించాలి

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 23(మనం న్యూస్) : సాదా బైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు అన్నారు. గురువారం అర్వపల్లి తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. అర్హులందరికీ సాదా బైనమా ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్



శ్రీకాంత్, డిటి అశ్విని, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, గ్రామ పాలన అధికారులు, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23, మనం న్యూస్: రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని సర్పంచ్ ఉప్పల రమేష్ అన్నారు. గురువారం



మండలంలోని చిమిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులందరూ పండించిన పంటను దళారులకు వద్దు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో వద్దు విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దోనూరు వీరారెడ్డి, ఆర్ ఐ పాండు, ఏవో పూజ, కొల్లూరి శ్రీను, ఆరుట్ల రాదు, సుర్వి లావణ్య, మోగుదాల వసంత, ఏర్పుల వెంకటేష్, సుర్వి వెంకటేష్, సుర్వి కిరణ్, దేశాని కృష్ణయ్య, కేసాని రాజు, నరసింహ, సూర్కంటి రంగారెడ్డి, సూర్కంటి కృష్ణారెడ్డి, మొగదాల యాదయ్య, సప్పిడి నర్సిరెడ్డి, పిఎసిఎస్ సీఈవో శేఖర్, మల్లెపల్లి దుర్గారెడ్డి, కొల్లూరి లింగయ్య, సుర్వి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని బీజేపీ నిరసన



చౌటుప్పల్, ఏప్రిల్ 23(మనం న్యూస్) : చౌటుప్పల్- వలిగొండ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన చేసిన శిలాఫలకం నుండి నిరసన ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. రెండు సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణ పనులు నత్తనడక నడుస్తున్నాయని తెలిపారు. నేడు రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగా నిలిపివేశారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి రోడ్డుపై దృష్టి పెట్టి వెంటనే పూర్తిచేయాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పనఅయిలయ్య యాదవ్, నాయకులు పోలోజు శ్రీధర్బాబు, కంచర్ల గోవర్ధన్రెడ్డి, గుజ్జుల సురేందర్రెడ్డి, పోలేపల్లి ముత్తయ్య, కంచర్ల వెంకట్రెడ్డి, గంట్ల బుచ్చిరెడ్డి, పబ్బతి శేఖర్, గోశిక నీరజ, కానుగు శేఖర్, అల్మాసిపేట గౌతమ్, కాసోజు గోపి, గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్, ఎల్లంకి పాండు, రాజపేట అశోక్గౌడ్, వరగంటి భాను, బత్తుల రాజశేఖర్, అంతటి నరేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్న చూపు

**మా బాధలు ప్రభుత్వానికి కనబడడం లేదా? : ఆడెపు వరలక్ష్మి**




నల్లగొండ– ఏప్రిల్ 23( మనం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ (మినీ) టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆమె హైదరాబాద్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారులను కలిసి,అంగన్వాడీల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.మార్చి నెల ముగిసి ఏప్రిల్ నెలాఖరుకు వస్తున్నా, ఇప్పటివరకు అంగన్వాడీల జీతాలు జమ కాకపోవడం దారుణం. అసెంబ్లీలో జీతాలు టైమ్ కి ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, వాస్తవానికి అంగన్వాడీలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేసిందని విమర్శించారు. 12 నెలల బకాయిలు: అప్‌గ్రేడ్ అయిన అంగన్వాడీ టీచర్లకు సుమారు ఏడాది కాలంగా జీతాలు పెండింగ్‌లో ఉండటంపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చాలి చాలని జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్న అంగన్వాడీలను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.అదనపు పనుల భారం: సర్వేలు, యాప్ ఎంట్రీల పేరుతో అంగన్వాడీలపై అదనపు భారాన్ని మోపుతూ వేధింపులకు గురిచేయడం ఆపాలని కోరారు. మార్చి నెల జీతాలను తక్షణమే విడుదల చేయాలి.ప్రతి నెల 1వ తారీఖునే జీతాలు జమ చేసేలా శాశ్వత పరిష్కారం చూపాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ (గ్రాట్యుటీ) వెంటనే అమలు చేయాలి.ప్రభుత్వ టీచర్లతో సమానంగా, అంతకంటే ఎక్కువ కష్టపడుతున్న అంగన్వాడీలను చిన్నచూపు చూడడం తగదు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే త్వరలో గట్టి కార్యాచరణ చేపడతామని" అని ఆడెపు వరలక్ష్మీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల సమావేశం



నాగారం,ఏప్రిల్ 23,మనం న్యూస్ : మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా పురోగతి,హాజరు, ప్రవర్తన,సహపాఠ్య కార్యక్రమాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు అదేవిదంగా ఉపాధ్యాయుల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని తెలిపారు.ప్రతి విద్యార్థి చదువులో మెరుగుపడేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా సహకరించాలని సూచించారు.వేసవి అభ్యాస వ్యూహం గురించి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలను నిమగ్నం చేయడం గురించి చర్చించారు.ముఖ్యంగా ప్రతిరోజూ ఆడుకోవడం, కథలు చెప్పడం,ఇంటి పనులు వంట చేయడం, తెలుగు,ఆంగ్ల పఠనం, వార్తలు చూడటం కథల పుస్తకాలు చదవడం వంటివి చేస్తూ ప్రతిరోజూ పిల్లలతో ఆడుకుంటూ సమయం గడపండి, హోర్డింగ్‌లు, తెలుగు మరియు ఆంగ్ల వార్తాపత్రికలను చదవడాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేసి, వారి అభిప్రాయాలను కూడా స్వీకరించారు. తల్లిదండ్రులు పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు బాలరాజు,విజయలక్ష్మి, లింగరాజు, రవి, సోమసుందర్, కృష్ణ, సాధన, రాధా, హసీనా, సుమారాణి, నాగరాజు, వీరన్న,అశోక్,పిడి మహేష్, నరేష్, వెంకన్న, శ్రావణ్,లింగయ్య,మహేష్, కలింగయ్య, సాయిరాం, వెంకటరమణ, తిరుమల, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 23(మనం న్యూస్) : ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ సీతారామారావు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి లోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి, తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్యదేవాలయాలను కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ విద్యాసాగర్, ఆ రైలు జలంధర్ రావు, వెంకట్ రెడ్డి, జిపిఓ అజయ్, భైరబోయిన మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో పోషణ్ పక్వాడ

నాగారం,ఏప్రిల్ 23,మనం న్యూస్ : మండలం డి.కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి1,2 కేంద్రాలలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సంధ్యగోవర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం గ్రామాలలో గర్భిణీలు,బాలింతలు రక్తహీనతతో ఉండకూడదని పోషణ పక్వాడ ప్రోగ్రాము సంవత్సరానికి రెండుసార్లు చేయడం జరుగుతుందని అన్నారు.తల్లులకు గ్రామాల్లో దొరికే పండ్లు,కూరగాయలు వాటిలో ఎక్కువ విటమిన్లు ప్రోటీన్స్ ఉంటాయని తెలిపారు.చిరుధాన్యాలు జొన్నలు,రాగులు, సద్దలు,ఊదలు,కొర్రలు, వాటిని ఎలా ఉపయోగించుకోవాలో అదేవిదంగా జంక్ ఫుడ్ పిల్లలకు పెట్టవద్దని పిల్లలకు స్నాక్స్ రూపంలో పల్లి పట్టిలు,రాగి లడ్డూలు నువ్వుల లడ్డులు ఇవ్వాలని చెప్పడం జరిగింది.అదేవిదంగా అంగన్వాడీ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం మంజుల,లక్ష్మణ్ రావ్,స్వరూప,జీపీవో జోగారావ్,ఏఎన్ఎం నాగమణి,ఆశా వర్కర్స్ మట్టమ్మ, నాగమణి, విఓలు అంగన్వాడీ టీచర్లు సీతమ్మ,జయమ్మ.గర్భిణీ స్త్రీలు,విద్యార్థులు తల్లులు వార్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది పాశం మాధవరెడ్డికి బార్ అసోసియేషన్ నివాళి

నల్లగొండ -ఏప్రిల్ 23( మనం న్యూస్) : స్థానిక కోర్టు సముదాయంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత న్యాయవాది, విద్యావేత్త పాశం మాధవరెడ్డి సంతాప సభ మంగళవారం అత్యంత విచారవదనాల మధ్య నిర్వహించబడింది. ముందుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పవన్ కుమార్,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి,సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు పాల్గొని మాధవరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సంతాప సభలో మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, సీనియర్,జూనియర్ మరియు మహిళ న్యాయవాదులు పాల్గొని మాట్లాడారు మంద సైదులు,మేక కుమార్ రెడ్డి,నేతి సత్యనారాయణ,టి.రాములు,ఇసారం కరుణాకర్,డి.రాజశేఖర్ నాయక్,వై.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు మాధవరెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## తుంగతుర్తి మైనారిటీ విద్యాసంస్థలో ఘనంగా మైనారిటీ సంక్షేమ వారోత్సవాలు



తుంగతుర్తి : ఏప్రిల్ 23, (మనం న్యూస్) : ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మైనారిటీ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం విద్యార్థుల అధ్యాపకుల కృషి ఫలితమేనని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మైనారిటీ సంక్షేమ వారోత్సవాలలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది సన్మానించారు, వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో ఉన్న మరుగుదొడ్లు, నాన్నకు గదులను, వంట గదులను తనిఖీ చేసి పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం విద్యార్థుల లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్, వకృత్వ, వ్యాసరచన, పోటీలతోపాటు సంస్కృతి ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు, ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించి పాఠశాల యొక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి పట్ల చేస్తున్న కృషిని వివరించారు, వచ్చే విద్యా సంవత్సరంలో మైనారిటీ విద్యార్థులు అడ్మిషన్లు పొందే విధంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కమిటీ ఎన్నిక

చిలుకూరు ఏప్రిల్ 23:(మనం న్యూస్) : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీని కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ సలహాదారు అమరబోయిన వీరబాబు,బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్- నూకపంగు వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్- కందుకూరు వంశీ క్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్-మండవ వీరబాబు, జనరల్ సెక్రటరీ-మల్లెపంగు ఉపేందర్,జాయింట్ సెక్రెటరీ-కందుకూరి కృష్ణమూర్తి, ఆర్గనైజర్-షేక్ మీరా,కో ఆర్గనైజర్-కోల శ్రీను, కోఆర్డినేటర్-సిద్దెల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# జిపి సిబ్బంది ప్రమాద బీమా ను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ వగ్గు రవి**

**గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా నమోదు**

**ఒక్కొక్కరికి 15 లక్షల ప్రమాద బీమా**



పెన్ పహాడ్ ఏప్రిల్ 23 (మనం న్యూస్) : గ్రామ సిబ్బంది ప్రమాద బీమా ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వగ్గు రవి అన్నారు గురువారం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 8 మంది సిబ్బందికి సర్పంచ్ తన సహకారంతో ఒక్కొక్కరికి 15 లక్షల విలువ కలిగిన ప్రమాద బీమాను స్థానిక బ్రాంచ్ పోస్ట్ పోస్టర్ రాకేష్ వద్ద ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆన్లైన్ ఖాతాలను ప్రారంభించి ఆ ఖాతా నుండి పోస్టల్ రిలయన్స్ టై అప్ తో నిర్వహిస్తున్న రిలయన్స్ కంపెనీకి చెందిన గ్యాంగ్ పాలసీలను నమోదు చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ప్రమాద బీమా పాలసీలను ప్రతి ఒక్కరు తీసుకోవాలని అందుకు ఎంతో దూరం వెళ్ళవలసిన అవసరం లేదని ఆయా గ్రామాల్లోని స్థానిక పోస్ట్ ఆఫీస్ లోనే పోస్టల్ సిబ్బంది ఈ పాలసీలను అందిస్తారని తెలిపారు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాకేష్ మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా అందించే ప్రమాద బీమా, జీవిత బీమాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చేసుకోవాలన్నారు స్థానికంగా అందుబాటులో ఉండి ఈ పాలసీలను అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది ఒగ్గు సత్తెమ్మ, మామిడి రజిత, నీరజ, ఒగ్గు నరేష్, సిలువేరు సైదులు, కట్టోజు శ్రవణ్, ఒగ్గు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలి**

**సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎండి సలీం**



నల్లగొండ -ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ బస్టాండ్ లో నిరవధికంగా కొనసాగే సమ్మెలో రెండో రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు కార్మికుల వెన్నంటి ఉండి పోరాడుతుందని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ పరిరక్షణకై కార్మికులు సమ్మె చేసేటప్పుడు కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచి ఇచ్చిన హామీని మరిచిందని అన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించేదానికన్నా ఆర్టీసీని ప్రైవేటు పరం చేయడంలో ప్రభుత్వం అధిక చొరవ చూపుతుందని ప్రజా పాలనలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం బాధాకరమని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీలతో మరొక మారు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి సాచివేత ధోరణి సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రివర్యులు సమ్మె విరమిస్తేనే చర్చలు జరుపుతామనడం విడ్డూరమని ఇది నియంతృత్వ ధోరణి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే గత ప్రభుత్వం మాదిరిగా కార్మిక ఉద్యమాలను అణిచివేసే వైఖరి ప్రదర్శిస్తుందని సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం కోసం కార్మికులు ఎదురుచూస్తున్న కార్మికులకు పోరాటం తప్ప మరో దారి లేదని పాలకులు గ్రహించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను రెచ్చగొట్టడం సరైనది కాదని అన్నారు. విద్యుత్తు ఎయిర్ బస్సుల డ్రైవర్లు సమ్మెకు మద్దతు తెలియజేయాలని ఆర్టీసీ పరిరక్షణకై జరిగే ఈ పోరాటంలో ప్రజలు మేధావులు ఇతరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, డిపో కార్యదర్శి షేక్ గులాం రసూల్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుట రవీందర్,ఉపాధ్యక్షులు లకపాక రాజు సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ ఆర్టీసీ జేఏసీ నాయకులు భువనగిరి నరేందర్ ఎన్ ఆర్ సి రాజు చంద్రయ్య యాసిన్ పాల్గొన్నారు.




# సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

పెన్ పహాడ్, ఏప్రిల్ 23(మనం న్యూస్):మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో రైతులకు సమగ్ర ఎరువుల వినియోగంపై గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త ఏ. కిరణ్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యతను వివరిస్తూ మట్టి నమూనాలను సేకరించే సరైన విధానాన్ని, భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగిస్తే పంట దిగుబడులు మెరుగుపడతాయని సూచించారు రైతులు తమ భూముల ఉత్పాదకతను పెంచుకోవాలంటే శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం అవసరమని తెలిపారు అలాగే సమగ్ర ఎరువుల వినియోగంలో భాగంగా పచ్చి ఎరువుల (గ్రీన్ మాన్యూరింగ్) వాడకం వల్ల నేల సారవంతం పెరగడం,నేల నిర్మాణం మెరుగుపడడం,రసాయన ఎరువుల వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు రైతులు అడిగిన పలు సందేహాలను వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

**మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడి లింగయ్య, గురు చరణ్**

పెన్ పహాడ్ ఏప్రిల్ 23 (మనం న్యూస్): విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందుతుందని విద్యార్థుల సమగ్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తామని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడి లింగయ్య, గురుచరణ్ అన్నారు. మండల పరిధిలోని టీజీఎంఎస్ అనాజిపురం పాఠశాలలో తన అధ్యక్షతన విద్యా సంవత్సరం ఆఖరి రోజైన గురువారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి ప్రతి విద్యార్థి ప్రగతిని తల్లిదండ్రులకు వివరంగా తెలియజేస్తూ వారి విద్యను మెరుగుపరుచుకోవాల్సిన అంశాలపై వారితో చర్చించారు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అనుసరించాల్సిన పద్ధతులు, పాఠశాలలో చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలు,విద్యా ప్రమాణాల గురించి వివరించారుఅదేవిధంగా రాబోయేవిద్యాసంవత్సరంలో అడ్మిషన్లపై కూడా తల్లిదండ్రులతో పరస్పర చర్చ జరిపి పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలు, నాణ్యమైన బోధన విధానాలపై అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో ఘనంగా పోషణ్ పక్వాడ్

చిలుకూరు, 23 (మనం న్యూస్): మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నుండి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించనున్నట్లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవి టీకా అవసరం

**మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్**

**101 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ పూర్తి**



పెన్ పహాడ్ ఏప్రిల్ 23(మనం న్యూస్): మండలంలోని గ్రామాల్లో 14 నుండి 15ఏళ్ల లోపు బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్ పీ వి టీకా దోహదం చేస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. హెచ్ పి వి టీకీకరణలో భాగంగా తన ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో 6, కేజీబీవీలో 15, మోడల్ స్కూల్ అనాజిపురంలో 17, జెడ్పీహెచ్ఎస్ అనాజిపురంలో 13, బీసీ వెల్ఫేర్ పాఠశాల దోస పహాడ్ లో 28, జడ్పీహెచ్ఎస్ అనంతారం లో 11, జెడ్పీహెచ్ఎస్ చీదెళ్లలో 4, జడ్పీహెచ్ఎస్ గాజుల మల్కాపురంలో 5 మంది, జడ్పీహెచ్ఎస్ లింగాలలో ఇరువురు బాలికలకు వ్యాక్సినేషన్ అందించినట్లు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 215 మంది విద్యార్థినులు హెచ్ పీ వి టీకా పొందినట్లు తెలిపారు ఈ టీకా బాలికలను భవిష్యత్తులో వచ్చే గర్భాశయం ముఖ ద్వారా క్యాన్సర్ నుంచి రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకా వేయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించిన వారవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరు వెంకన్న,ఎమ్ ఎల్ హెచ్ పి లు అనూష, కవిత, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏఎన్ఎంలు వీరమ్మ, సైదమ్మ, దుర్గ భవాని, ఇందిర, ధనమ్మ, నాగలక్ష్మి, సునీత, సుజాత, మాధవి, గీత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# యాదవ వంశస్తుల కులదైవం సౌనమ్మ ఆలయం

**స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం**

తుంగతుర్తి : ఏప్రిల్ 23,( మనం న్యూస్) : తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ యాదవుల కుల దైవం సొంటె కుంట చెరువు వైపుగల సౌనమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా స్లాబ్ నిర్మాణ పనులు గురువారం యాదవ సోదరులతో కలిసి గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదవ వంశస్తుల ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా గ్రామంలోని యాదవ సోదరుల కుటుంబాలతోపాటు, గ్రామ ప్రజల వ్యవసాయ పాడి పంటల పశు పక్షాదులను కాపాడాలని సౌనమ్మ తల్లి చల్లని దీవెనలు గ్రామాభివృద్ధికి , గ్రామ ప్రజలందరికీ నిండుగా ఉండాలని తెలియజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా యాదవ సోదరులందరూ కలిసి సంతోషంగా దేవాలయ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, యాదవ కుటుంబీకుల పెద్దగొల్ల ఉప్పుల యాదయ్య, సైదులు, మల్లయ్య ,శ్రీను, కలంచర్ల పెద్ద మల్లయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాచారం వాసికి జాతీయస్థాయిలో అరుదైన గుర్తింపు

**శ్రేయోభిలాషులు పలువురి అభినందనలు**



పెన్ పహాడ్ ఏప్రిల్ 23 (మనం న్యూస్):మండల పరిధిలోని మారుమూల గ్రామమైన మాచారం గ్రామానికి చెందిన చిత్రం శంభయ్య అంకమ్మ దంపతుల కుమారుడు చిత్రం రవి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2010 సంవత్సరంలో ప్రవేశపెట్టిన 108 అత్యవసర సేవలకు గాను ఈ ఎం టి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కీసర మండలంలో గత 16 సంవత్సరాలుగా ఉత్తమ సేవలను అందించినందుకు గాను జాతీయస్థాయిలో గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ డైరెక్టర్ జీవీకే రెడ్డి, సంస్థ చైర్మన్ కృష్ణంరాజు చేతుల మీదుగా, తెలంగాణ రాష్ట్ర హెడ్ సుధాకర్ తో కలిసి ఈ అవార్డును, గోల్డ్ మెడల్, క్యాష్ అవార్డును అందుకున్నారు ఈ సేవలో చేరిన నాటి నుండి నేటి వరకు గర్భిణీ, ప్రసవ వేదనపడుతున్న స్త్రీలకు, అనేకమంది అత్యవసర సేవలకోసం బాధపడుతున్న రోగులకు క్లిష్ట పరిస్థితుల్లో నేనున్నానంటూ ఉత్తమ సేవలు అందించా డు. వారి ప్రాణాలను కాపాడడంలో వారికి పునర్జన్మను అందించాడు కరోనా సమయంలో కూడా అనేకమందికి అందు బాటులో ఉండి సేవలందించి నందుకు గుర్తింపు పొంది ఈ అవార్డును అందుకో వడం జరిగింది రోగుల ప్రాణాలను కాపాడి ప్రాణదాతగా నిలిచి ఒకటి కాదు రెండు కాదు అనేకసార్లు ప్రాణ రక్షకుడిగా సేవలు అందించి రాష్ట్రస్థాయిలో ప్రాణప్రదాతగా అవార్డు పొందుకొని ప్రస్తుతం ఏకంగా జాతీయస్థాయిలోనే లైఫ్ సివియర్ అవార్డు అందుకున్న రవికి తన శ్రేయోభిలాషులు బంధువులు మిత్రులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు తాను ఎప్పుడు ఇలాంటి సేవలను అందించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# శివాలయానికి భారీ విరాళం

**ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి**

**మాజీ వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి**

**దాతను అభినందించిన పురోహితులు సత్యనారాయణ శర్మ**



పెన్ పహాడ్ ఏప్రిల్ 23 (మనం న్యూస్): మండలంలోని లింగాల గ్రామంలో స్థానిక పురోహితులు, వేద పండితులు, ఆలయ నిర్మాణ కర్త ఇరువంటి సత్యనారాయణ శర్మ, దాతలు, భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామి రాతి పునర్నిర్మాణంలో భాగంగా ఆలయానికి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, వ్యాపారవేత్త గార్లపాటి సింగారెడ్డి పద్మ దంపతులు హైదరాబాద్ లోని తన స్వగృహంలో పురోహితులు సత్యనారాయణ శర్మకు గురువారం రూ.3 లక్షల 115 భారీ విరాళాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా పురాతన దేవాలయ పునర్నిర్మాణం చేపట్టిన శివాలయానికి దాతలు సహకరించి విరివిగా విరాళాన్ని అందించాలని కోరారు గ్రామంలో దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు విరాళాన్ని అందించిన దాత సింగారెడ్డి పద్మ దంపతులను పురోహితులు సత్యనారాయణ శర్మ ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సూర్యాపేట ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) : హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని వేసవికాలంలో ఎండలు ఎక్కువ గా ఉన్నందు వలన గ్రీనరీలో నాటిన మొక్క లకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదా రుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శ కంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ పిడి నాగయ్య, సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల అన్నారంలో 35 చిత్ర పటాలు ఆవిష్కరణ

చిలుకూరు, ఏప్రిల్ 23 (మనం న్యూస్): మండలంలోని పాలెఅన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన 65 జాతీయ నాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారుల చిత్ర పటాలను గురువారం తహసీల్దార్ ధ్రువకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఆదర్శనీయం అయిన జాతీయనాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు తదితర నాయకుల చిత్ర పటాలను ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గుజ్జుల నరసింహారెడ్డి, సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వ ర్లు, ఉప సర్పంచ్ గండ్ర లింగస్వామి, ఆర్వి మంత్రిప్రగడ సీతారామచంద్రరావు, ఉ పాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

